# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 328 పేజీలు - 6 శుక్రవారం 18 అక్టోబర్ 2024


## జీహెచ్ఎంసీ నూతన కమిషనర్‌గా ఇలంబరితి బాధ్యతలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 17:** (టీఎస్) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కమిషనర్‌గా అధికారి కె. ఇలంబరితి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు (జిహెచ్ఎంసి) కమిషనర్‌గా ఉన్న ఆమ్రపాలి కాటా ఏపీకి వెళ్ళిన నేపథ్యంలో.. ఆ స్థానాన్ని ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఇలంబరితికి జీహెచ్ఎంసీ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన జీహెచ్ఎంసీ కమిషనర్‌గా తన బాధ్యతలు చేపట్టారు.





● మూసీ మురికి నుంచి పేదలను కాపాడుతాం ● మూడు నెలలు కెటిఆర్, హరీస్, ఈటెల అక్కడ ఉంటారా ● వారికి సకల సౌకర్యాలు కలిగంచి ఉంచుతాం ● పేదలను తరిమి కొట్టేంత దుర్మార్గం చేయలేదు ● మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ● బాధితులను హింసించింది మరిచారా ● మీడియా సమావేశంలో వివరణ ఇచ్చిన సిఎం రేవంత్

## మూసీ సుందరీకరణ కాదు..
# మూసీ నది పునరుజ్జీవం

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 17:** తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పార్టీలపై ఆయన ఆగ్రమం వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. 'మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టామని అన్నారు. నగరం మధ్య గుండా నది వెళు_న్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేమలఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ. 25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా

వివరాలు 2లో




● తెలంగాణ కోసం కొట్లాడేది కేవలం మన పార్టీయే ● ఇది కెసిఆర్, కెటిఆర్‌దో కాదు... తెలంగాణ ప్రజలది

కాంగ్రెస్ పాలనలో దోపిడీ పెరిగింది ● బిజెపి మత రాజకీయాలు చేస్తోంది ● బిఆర్ఎస్‌వి సమావేశంలో కెటిఆర్ విమర్శలు


## బిఆర్ఎస్ తెలంగాణ
# అస్తిత్వ పార్టీ

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 17:** రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే తెలంగాణ మూగబోతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు. తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు. బడే భాయ్ చోటే భాయ్ ఒక్కటే. పైననేమో జూమ్లా పీఎం.. ఇక్కడ్నేమో హౌలా సీఎం.. ఈయనకు ఏం తెల్వది.. ఆగమాగం అవుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో కరెంట్ కనెక్షన్ కోసం 25 లక్షలు సమర్పించుకున్నట్లు చెప్పాడు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత పది నెలల్లో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రతిపక్షంలో కూర్చుంటామని ఊహించలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమాదం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు.

వివరాలు 2లో

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయి




## పోడు భూముల విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించవద్దు : మంత్రి సీతక్క




## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా..!



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 17 :** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ సంజీవ్ ఖన్నాని కొలీజియం సిఫారసు చేసింది. తదుపరి సీజేగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరుని ప్రస్తుత సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ కేంద్రానికి ప్రతిపాదించారు. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపితే సుప్రీంకోర్టు 51వ సీజేగా జస్టిస్ ఖన్నా నియామకం కానున్నారు. ఈ ప్రతిపాదనను ప్రస్తుత సీజేఐ లేఖ రూపంలో కేంద్ర న్యాయశాఖకు పంపుతారు. తర్వాత, దాన్ని ప్రధానమంత్రి పరిశీలన కోసం న్యాయశాఖకు పంపనుంది. ప్రధాని ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. చివరగా.. రాష్ట్రపతి అనుమతితో ఆయన ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు చేపడతారు. నిబంధనల ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ జడ్జి పేరును సిఫార్సు చేస్తారు. కాగా..ప్రస్తుత సీజేఐ జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్ గా ఉన్నారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం ఈ ఏడాది నవంబరు 11తో ముగియనుంది. నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు.

## గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన..

- టీపీసీసీ చీఫ్ కీలక నిర్ణయం!




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 17:** ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్ పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు పూర్తి చేస్తున్న వేళ ఈ పరీక్షలను వాయిదా వేయాలంటూ గ్రూప్ -1 అభ్యర్థులు మరోసారి రోడ్డెక్కారు. తమ డిమాండ్లు పరిష్కరించకుండా పరీక్ష నిర్వహించవద్దని గత రాత్రి అశోక్ నగర్ వద్ద పెద్ద ఎత్తున అభ్యర్థులు ఆందోళన చేపట్టగా ఇవాళ ఉదయం గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో గాంధీ భవన్ వైపు వచ్చేందుకు ప్రయత్నించిన అభ్యర్థులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అభ్యర్థుల బృందంతో మాట్లాడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. అభ్యర్థుల బృందంతో చర్చించి వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని టీపీసీసీ భావిస్తున్నట్లు సమాచారం. ఇక గురువారం ఉదయం గ్రూప్-1 అభ్యర్థులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ను కలిసి మెయిన్స్ పరీక్షను వాయిదా వేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



## మోసం చేయడంలో రేవంత్ రెడ్డి ఘనుడు: మంద కృష్ణ మాదిగ

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 17 :** నమ్మించడంలో.. మోసం చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఘనుడని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ అమలులో ఎందుకు జాప్యం చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాదిగ, ఉపకులాలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అమలు చేసే విషయంలో రాష్ట్రం ముందుంటుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. కానీ అమలు విషయంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. వర్గీకరణపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. వర్గీకరణ అమలులో పంజాబ్, తమిళనాడు మొదటి వరుసలో నిలిచాయని ప్రశంసించారు. అందరికంటే ముందే అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి మాత్రం పక్కన పెట్టేశారన్నారు.

# పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

● అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 17:** ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ .. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను

వివరాలు 2లో

# మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం

(మొదటి పేజీ తరువాయి)

కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?' అని సీఎం ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టుకు ఎందుకు చేపట్టారో వివరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నేతలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. మూసీ సుందరీకరణ అంశంపై వివాదం మరింత చెలరేగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం మీడియా ముందుకు వచ్చారు. మూసీ వివాదంపై స్పష్టత ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రధానులు పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేశారని.. గత ప్రధానులు సంస్కరణలు తెచ్చిన ప్రతిసారీ కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చిందని సీఎం గుర్తు చేశారు. 10 నెలలుగా అధికారులు నిద్రాహారాలు మాని మూసీపై పనిచేస్తున్నారని సీఎం తెలిపారు. మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారన్నారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని అన్నారు. విషవలయంలో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారు. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా సీఎం పేర్కొన్నారు. 'మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి' అని సీఎం ప్రశ్నించారు. మీడియా సమావేశంలో సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మద్దతు ధరలపై మండిపడ్డ హరీష్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్17:** తెలంగాణ రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పత్తికి కేంద్రం చెల్లించే మద్దతు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోవిధంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు.ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. ఒకే దేశం-ఒకే పన్ను, ఒకే దేశం- ఒకే ఎన్నిక, ఒకే దేశం- ఒకే రేషన్ అంటూ ఊదరగొట్టే కేంద్ర ప్రభుత్వం.. ఒకే దేశం- ఒకే కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వడం లేదు. నాణ్యమైన పత్తిని పండిస్తున్న తెలంగాణ రైతు పట్ల ఎందుకీ వివక్ష? గుజరాత్ పత్తికి మద్దతు ధరగా క్వింటాకు రూ.8,257 చెల్లిస్తున్న కేంద్రం.. తెలంగాణకు రూ.7,521 మాత్రమే ఇవ్వడం దుర్మార్గం. గుజరాత్‌కు ఒక నీతి, తెలంగాణకు ఒక నీతా? అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## రామగుండంకు మహర్దశ

### - అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి మోక్షం

**తొలి అక్షరం/కరీంనగర్,అక్టోబర్17:** రామగుండం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. త్వరలోనే రుడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్కాన్ సింగ్ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం రుడా ఏర్పాటుకు అంగీకరించినట్లు తెలిసింది. అధికారికంగా రుడా ఏర్పాటు ఉత్తర్వులు వెలువడితే రామగుండంకు మహర్దశ రానుంది. ఎన్నికల హామీని నెరవేర్చబోతున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ను పారిశ్రామిక ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.

## ర్యాష్ డ్రైవింగ్ వద్దన్నందుకు దాడి

### - చికిత్స పొందుతూ యువకుడు మృతి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్17:** సికింద్రాబాద్ పరిధిలో అల్వాల్‌లో దారుణం చోటు చేసుకుంది. బైక్‌పై ర్యాష్‌గా వెళ్లొద్దని చెప్పినందుకు ఆంజనేయులు అనే వృద్ధుడిపై ఓ యువకుడు దాడి చేశాడు. తీవ్రగాయాలపాలైన వృద్ధుడు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. 10 రోజుల క్రితం దాడి ఘటన జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. రూ.లక్షలు ఖర్చుపెట్టినా ప్రాణం దక్కలేదని మృతుడి కుమారుడు వాపోయాడు. తన తండ్రి మృతికి కారణమైన యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులతో జాగ్రత్త: సుప్రీంకోర్టు

**తొలి అక్షరం/ఢిల్లీ అక్టోబర్ 17:** జర్నలిస్టులను కొట్టిన,తిట్టిన 50,000 జరిమానా,5 ఏళ్లు జైలు శిక్ష విధించనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది.సుప్రీంకోర్టు తీర్పు పై పలు జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి..

## సీఎంఓ అనుమతితోనే హెలికాప్టర్ సేవలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్17:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్ర మంత్రులు ముఖ్యమంత్రి కార్యాలయ అనుమతితో.. సమయాన్ని ఆదా చేసేందుకు మాత్రమే హెలికాప్టర్ సేవలను ఉపయోగించుకోవడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి స్పష్టం చేశారు.ఇందులో భాగంగానే తానూ కూడా పలు జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, సమీక్షా సమావేశాలకు వెళ్లినప్పుడు ముఖ్యమంత్రి కార్యాలయ అనుమతితోనే హెలికాప్టర్ సేవలను వినియోగించుకున్నట్టు తెలిపారు.వరదల సమయంలో కేంద్ర మంత్రుల పర్యటనలకు, సహాయ పునరావాస కార్యక్రమాలకు, గణేష్ నిమజ్జనాన్ని సజావుగా నిర్వహించేందుకు హెలికాప్టర్ సేవలను వినియోగించుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గత నాలుగు నెలల్లో తాను, ఇతర మంత్రులు 7 సార్లు హెలికాప్టర్ సేవలను వినియోగించుకున్నారని కోమటిరెడ్డి తెలియజేశారు.ఇతర మంత్రులతో అధికారిక సమావేశాలకు వెళ్లేందుకు తనకు గానీ, ఇతర మంత్రులకు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ హెలికాప్టర్ సేవల ను వినియోగించుకునేందుకు ముఖ్యమంత్రి కార్యాలయం అనుమతి నిరాకరించలేదని మంత్రి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.



## బిఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ఓ పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలతో దొంగల్లో కలిసిపోయారు. మన ఆడబిడ్డ కవితమ్మను ఐదున్నర నెలలు జైల్లో పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొట్లాడినం, పోరాడినం కానీ ఎవరికీ లొంగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన దానికి భిన్నంగా ఫలితాలు వచ్చాయి. ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వస్తుండే అని అనుకుంటున్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను తలచుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదు.. ఇది తెలంగాణ ప్రజల గొంతుక అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.. కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే తెలంగాణకు రక్షణ. ఈ పార్టీ మరో 75 ఏండ్ల పాటు ఒక డీఎంకే లాగా, శిరోమణి అకాలీదళ్ లాగా ఉంటది. ఈ పార్టీ మన తెలంగాణ ప్రజలది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో మనం జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్‌నే శత్రువుగా చూడాల్సిన అవసరం లేదు. తెలంగాణ సమాజానికి మరింత డేంజరస్ పార్టీ బీజేపీనే. మతాలను అడ్డంపెట్టుకుని, మతపరమైన రాజకీయాలు చేస్తూ.. దేవుడిని అడ్డుపెంట్టుకుని పిల్లలను రెచ్చగొడుతున్నారు. తెలంగాణకు చేసిందేమీ లేదు బీజేపీ. ఐఐటీ, ఐఐఎం, మెడికల్, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. ఆఖరికి ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదు. తెలంగాణకు ఏం ఇచ్చారని అడిగితే ఎవరు చెప్పరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మాటలు రావు. కానీ పిల్లలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 32 జిల్లాల్లో పార్టీ ఆఫీసులు ఉన్నాయి. ప్రతి జిల్లాలో బీఆర్ఎస్వీ సమావేశాలు జరగాలి. మండలం, నియోజకవర్గం స్థాయిలో కమిటీలు వేసుకుందాం. సమర్థవంతమైన విద్యార్థి నాయకులు ఉన్నారు. వారిని జిల్లాలకు పంపుదాం. మండల కమిటీ, కాలేజీ కమిటీలను భర్తీ చేసి కొత్త నాయకత్వాన్ని ఎంకరేజ్ చేసుకు ందాం. ఎక్కడికక్కడ సోషల్ మీడియాలో క్రియాశీలక పాత్ర పోషించాలి. కేసులకు భయపడొద్దు.. లీగల్ సెల్‌ను బలోపేతం చేస్తున్నాం. విద్యార్థి నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. బీఆర్ఎస్వీ లేని కాలేజీ ఉండొద్దు. విద్యార్థి నాయకులకు రాజకీయంగా అవకాశాలు ఇస్తాం. మున్సిపల్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు ఇతర పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

## 21న కొత్త మెడికల్ కళాశాలలు ప్రారంభం..

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 17:** తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన 8 మెడికల్ కాలేజీలను ఈ నెల 21న ప్రారంభించాలని వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించింది. వీటిని సీఎం రేవంత్‌తో ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.మంత్రి సీతక్క నియోజకవర్గంలోని కాలేజీని ప్రారంభించాలని సీఎం రేవంత్ ను కోరినట్లు తెలుస్తోంది. జోగులాంబ గద్వాల, నారాయణపేట, ములుగు, నర్సంపేట, మెదక్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరిలో మెడికల్ కాలేజీలు ఏర్పాటైన సంగతి తెలిసిందే.

## హైదరాబాద్ లో 30 చోట్ల ఐటీ దాడులు..

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 17:** హైదరాబాద్ లో ఐటీ దాడులు మళ్లీ మొదలు అయ్యాయి. ఇవాళ ఉదయం నుంచే హైదరాబాద్ లో ఐటీ దాడులు మొదలు అయ్యాయి. హైదరాబాద్ లోని 30 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేస్తున్నారు ఐటీ అధికారులు.ముఖ్యంగా కొల్లూరు, రాయదుర్గంలో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. గూగి ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్, అన్విత బిల్డర్స్ లో తనిఖీలు చేస్తున్నారు అధికారులు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాలో సోదాలు జరుగుతున్నాయి. బొప్పరాజు శ్రీనివాసు, అచ్యుతరావు ఇళ్లలో తనిఖీలు చేస్తున్నారు ఐటీ అధికారులు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డిలో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు ఐటీ అధికారులు. అయితే.. ఈ ఐటీ దాడులపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## అయినను పోయిరావలెను హస్తినకు..

### • రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ సెటైర్లు

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 17:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కామెంట్స్ చేశారు. పైసా పనిలేదు-రాష్ట్రానికి రూపాయి లాభం లేదు.. 10నెలలు - 25 సార్లు - 50 రోజులు.. పోను 25 సార్లు, రాను 25 సార్లు, నీ ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేసి సిల్వర్ జూబ్లీ కూడా చేస్తివి. తట్టా మట్టి తీసింది లేదు.. కొత్తగా చేసింది అసలే లేదు.. అయినను పోయి రావాలె హస్తినకు.. అంటూ ఎద్దేవా చేశారు.అన్నదాతల అరిగోసలు.. గాల్లో దీపాల్లా గురుకులాలు.. కుంటుపడ్డ వైద్యం.. గాడి తప్పిన విద్యా వ్యవస్థ.. అయినను పోయి రావాలె హస్తినకు.. మూసి పేరుతో - హైడ్రా పేరుతో పేదోళ్ల పొట్టలు కొట్టి - 420 హామీలను మడతపెట్టి మూలకు వేసి.. అయినను పోయి రావాలె హస్తినకు.. పండగలు పండగళ్లా లేవు.. ఆడబిడ్డల చీరలు అందనేలేవు.. అవ్వా తాతలు అనుకున్న పింఛను లేదు.. తులం బంగారం జాడనే లేదు.. స్కూటీలు లేవు.. కుట్టు మిషిన్లు లేవు.. అయినను పోయి రావాలె హస్తినకు' అంటూ కేటీఆర్ విమర్శలు చేశారు. కాగా పేదల ఇళ్లు కూల్చి.. బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టి డబ్బు వసూళ్ల కోసమే రేవంత్ సర్కార్ హైడ్రా తెచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. పేదలకు తాము అండగా ఉంటామని, క్షేత్రస్థాయిలో పర్యటించి.. బస్తీలు, కాలనీల్లోని వారి భరోసా కల్పిస్తామన్నారు. ఘాష్ట్రం దివాలా తీసిందని ప్రచారం చేస్తూ.. తెలంగాణ పట్ల అందరూ నమ్మకం కోల్పోయేలా.. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దిక్కుమాలిన పాలనవల్ల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు. లక్షన్నర కోట్లతో చేపడుతున్న మూసీ సుందరీకరణ వెనుక భారీ కుంభకోణం ఉందని, దానికోసం నిధులు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు.

## పోడు భూముల విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించవద్దు : మంత్రి సీతక్క



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 17:** పోడు భూముల విషయంలో అటవీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని మంత్రి సీతక్క సూచించారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆమె మాట్లాడుతూ ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాటయోధుడు కొమురం భీమ్ అన్నారు.ఆయన లేకపోతే తన ఉనికి లేదన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లక్షా అరవై వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చామన్నారు.పోడు భూముల విషయంలో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని సూచించారు. గిరిజనులకు అన్ని విషయాల్లో అవగాహన కల్పించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలో జోడేఘాట్కు వస్తారన్నారు. అటవీ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కులగణన జరుగుతోందని అధికారులకు అందరూ సమాచారం ఇవ్వాలని సూచించారు. నాయక్ పోడు తెగలు మైదాన ప్రాంతాల్లో ఉన్నారని, కాబట్టి అధికారులు వాస్తవ నివేదికను తయారు చేయాలని సూచించారు. ఆదివాసీ చట్టాలను తీసుకు వచ్చిన ఘనత కాంగ్రెస్దే అన్నారు. సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా ముందుకు వెళతామన్నారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

### - రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయి



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 17:** తెలంగాణలో రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర కోస్తా, తమిళనాడులో కేంద్రీకృతమైన అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితలం ఆవర్తనం కొనసాగుతుందని.. సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశకు వంగి ఉందని పేర్కొంది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఈ నెల 20 వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. దాని ప్రభావంతో 22 వరకు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని.. ఆ తర్వాత వాయువ దిశగా పయనిస్తూ మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలతో పాటు వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, నారాయణపే, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలుపడుతాయని ఐఎండీ అంచనా వేసింది.

## పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశి ంచారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి. టీజీపీ ఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహిం చాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థి తుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది స్వప్న




తొలి అక్షరం/చెన్నరావుపేట, అక్టోబర్ 17: మండలం కేంద్రంలోని తోపన్ గడ్డ తండాలో నూతన వధువు వరులను ఆశీర్వదించిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా పెద్ది స్వప్న నూతన వధూవరులను ఆశీర్వదించి చిరు కానుకను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలం తొపన్ గడ్డ తండా గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ ఈర్య నాయక్ -వనిత కూతురు శిరీష-భరత్ కుమార్,వివాహ వేడుకకు హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించిన వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న,వారి వెంట చెన్నారావు పేట మాజి ఎంపీపీ జక్క అశోక్ యాదవ్, నెక్కొండ మండల బి ఆర్ ఎస్ పార్టీఅధ్యక్షులు సంగని సూరయ్య,నెక్కొండ మండల మాజి ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజి వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,నాయకులు వాగ్య నాయక్,ప్రభాకర్,మాతంగి రాజు,ధరవత్ శివరాం,బాలాజీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ



తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 17: మండలంలోని కోనాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్. జి. రాధిక మాట్లాడుతూ రైతులు సకాలంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశువులు ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ ఏ. రాజు గోపాలమిత్ర ప్రసాద్ మరియు రైతులు పాల్గొన్నారు.

## నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తు ఆహ్వానం: ఈవో వేణుగోపాల్




తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 17: నర్సింహులపేట మండలంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో వేణుగోపాల్ పేర్కొన్నారు. గురువారం తొలి అక్షరంతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అర్హత ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల చివరి వరకు వరంగల్ సహాయ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## మహా భోగ్ గోర్ మళావోను విజయవంతం చేయండి



తొలి అక్షరం/ నెక్కొండ, అక్టోబర్ 17: వరంగల్ జిల్లా నెక్కొండ నెక్కొండ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ మరియు గోర్ సేన, గోర్ శిక్వాడి ఆధ్వర్యంలో గోర్ మళావో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ మహా భోగ్ గోర్ మళావో కార్యక్రమంలో నెక్కొండ మండలంలోని అన్ని తండాలలో ఉన్న గోర్ బంజారా ప్రజలందరూ సంగారెడ్డి జిల్లా లో జరిగే మహా భోగ్ గోర్ మళావో కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని నవంబర్ 24,25 న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోర్ శిక్వాడి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హట్యా నాయక్, ఉమ్మడి జిల్లా వచారి బోడ కిషన్ నాయక్, గోర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు ధారావత్ కిషన్ నాయక్, మహిళ అధ్యక్షులు కమలాబాయి, నెక్కొండ మండల మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు వివిధ తండాల నాయకులు బాలాజీ, వాగ్య ,వెంకట్రాం, రవి తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ వాస్తవ్యులు క్రీడలు వివిధ రంగాలలో రాణించిన వారికి అవార్డు ప్రధానం చేయాలని కలెక్టర్‌కు వినతి



తొలి అక్షరం/ నెక్కొండ, అక్టోబర్ 17: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి వివిధ రంగాలలో పేరు ప్రఖ్యాతలను ప్రపంచ వ్యాప్తంగా తెలుసుకునేలాచేసిన వారు. ఒకరు. (క్రీడలు) దేశ వ్యాప్తంగా గొప్ప గొప్ప అవార్డు లు అందుకున్న. వారు ఒకరు (వాస్తు. జ్యోతిషం) మొదలగు వాటి లో వాలీబాల్ ఇండియా టిం.. కెప్టెన్. గా (వికలాంగుల) ఎన్నో బహుమతులు. అందుకున్న వారు ఇంకొకరు. నెక్కొండ మరియు చుట్టు ప్రక్క ల మండలాల.. ప్రజలకు ప్రయాణసౌకర్యం..కొరకు.. రైల్వే ఫోరం. తరుపున ప్రచారం చేసి పలు ట్రైన్ లు శాశ్వతంగా నెక్కొండ లో ఆగాలని.. ప్రయాణికులకు అవగాహన కలిగిస్తున్న. .వారు(ఇద్దరికీ) ప్రయాణికులు వారు వారి. గమ్యస్థానం చేరుకునేలా కృషి చేశారు,ఎక్కువగా వీరు అందరికి ఒకే వేదికపై సన్మానం చేయాలని నెక్కొండ ప్రజలతోకలిసి ప్రయత్నం చేస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ని కలిసి పై విషయం తెలిపి వారి సమయం అడగడంజరిగింది,కావుననెక్కొండ ప్రజలు.నాయకులు సహకారం అందించి ఈ య్నెక్క కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుకుంటూ మండలంలో ఉన్న గొప్ప గొప్ప పనులను చేసేవారికి ప్రతి ఒక్కరి ఆశీర్వాదంతో ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు చేసేలా ప్రతి ఒక్కరు తోడ్పాటును అందిస్తారని ఆశిస్తున్న నెక్కొండ మండల కేంద్రానికి చెందిన వనం అన్వేష్ (ప్రభాకర్ రాజ్). ఈదునూరి రమేష్ మొదలగు వారుఉన్నారు.

## నెక్కొండ మండలంలో బిజెపి సభ్యత కార్యక్రమం

**- బిజెపినీ బలోపేతం చేయడంలో అందరూ భాగస్వామ్యం కావాలి**

**- మండలం బిజెపి అధ్యక్షులు నాయిని అశోక్**



తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 17: మండల కేంద్రంలోని బిజెపి అధ్యక్షులు నాయిని అశోక్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా విధివిధానాల గురించి చర్చించడం జరిగింది అదేవిధంగా ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు చురుగ్గా జరిగేటట్టు మార్గదర్శకాలను రూపకల్పన చేయడం తోపాటు బిజెపిని బలోపేతం చేసే సంకల్పంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం భాగస్వాములు అవ్వాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా నెక్కొండలో సభ్యత్వ నమోదు శిబిరం నిర్వహించిన వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా సభ్యత్వ ఇంచార్జ్.పొనుగోటి పాపారావుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్యుదయాకర్ బీజేవైఎం నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ ఆముదాల రమేష్ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు నెక్కొండ మండల సీనియర్ నాయకులు దామచర్ల రామారావు శ్రీరంగం శ్రీనివాస్ తాళ్లూరి లక్ష్మయ్య రాంపల్లి రాజగోపాల్ గడ్డల సతీష్ శ్రీరంగం సంపత్ మల్లం మల్లేష్ మంగిశెట్టి మల్లయ్య మందాడి రంగారావు జయప్రకాష్ సంపత్ రావు సుబ్బారావు నాగరాజు గొట్లకొండ వెంకన్న బిజెపి కార్యకర్తలు హాజరయ్యారు.

## జల్లేపల్లిలో తొలితరం కలం యోధుడు జర్నలిస్ట్ షోయబ్ ఉల్లాఖాన్ జయంతి వేడుక

తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 17: అసమాన కలం యోధుడు తొలితరం జర్నలిస్టు షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి ఒక్క జర్నలిస్టు ఆదర్శంగా తీసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, షోయబుల్లాఖాన్ స్వగ్రామమైన సుబ్లేడ్ నివాసి, తిరుమలాయపాలెం మండల వర్కింగ్ జర్నలిస్టు మన జ్యోతి రిపోర్టర్ కామల్ల వీరయ్య అన్నారు. గురువారం మండల సభ్యుల ఆధ్వర్యంలో ఆసమాన కలం యోధుడు, నిజాం ప్రభుత్వ పాలనకు ఎదురు నిలిచి అక్షర తూటాలను పేల్చిన తొలితరం ఉద్యమ జర్నలిస్ట్ షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ఆయన పుట్టిన గ్రామం ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం సుబ్లేడ్ లో జన్మించినందుకు నేను ఎంతో సంతోషపడుతున్నానని నిజాం నిరంకుశ పాలనకు ఎదురు తిరిగి కథనాలు రాసిన కలం కార్మికుడు షోయబ్ ఉల్లాఖాన్ అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని ఆయన అన్నారు షోయబుల్లాఖాన్ 1920 అక్టోబర్ 17న సుబ్లేడ్ గ్రామంలో జన్మించాడని ఆయన తండ్రి హబీబుల్లాఖా న్ నిజాం ప్రభుత్వంలో రైల్వే శాఖల పనిచేసిన అతి పేద కుటుంబమని ఈ సందర్భంగా వీరయ్య తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వి రిపోర్టర్ గాదరి బాబు మాట్లాడుతూ ఇటీవల హైకోర్టు కూడా జర్నలిస్టులు ప్రభుత్వాలను ప్రశ్నించిన వారే నిజమైన జర్నలిస్టులని ప్రభుత్వాలను విమర్శించే కథనాలు రాసే హక్కు జర్నలిజానికి జర్నలిస్టులకు ఉందని ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ విమర్శిస్తూ కథనాలు రాసే వారిపై కేసులు పెట్టడం గాని వారిని భయభ్రాంతులకు గురి చేయడం గాని వారిని తిట్టడం గాని చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని తీర్పునివ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారే నిజమైన కలం కార్మికులని ప్రతి ఒక్కరూ షోయబ్ ఉల్లాఖాన్ ను ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మన జ్యోతి రిపోర్టర్ కామల్ల వీరయ్య పృథ్వి రిపోర్టర్ గాదరి బాబు, శ్రీను వెంకన్న సతీషు వంశి రాజు వీరస్వామి మణి తదితరులు పాల్గొన్నారు.




## అసమాన కాలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్‌ను ప్రతి జర్నలిస్టు ఆదర్శంగా తీసుకోవాలి

**- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య**

**- తొర్రూరులో తొలితరం కలం యోధుడు స్వయంగా జయంతి వేడుక**




తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), అక్టోబర్ 17: అసమాన కాలం యోధుడు తొలితరం జర్నలిస్టు షోయబ్ ఉల్లాఖాన్ ను ప్రతి ఒక్క జర్నలిస్టు ఆదర్శంగా తీసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొమనబోయిన యాకయ్య అన్నారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ తొర్రూరు మండల సభ్యుల ఆధ్వర్యంలో ఆసమాన కలం యోధుడు, నిజాం ప్రభుత్వ పాలనకు ఎదురు నిలిచి అక్షర తూటాలను పేల్చిన తొలితరం ఉద్యమ జర్నలిస్ట్ షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి సందర్భంగా యాకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురు తిరిగి కథనాలు రాసిన కలం కార్మికుడు షోయబ్ ఉల్లాఖాన్ అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని... ఇటీవల హైకోర్టు కూడా జర్నలిస్టులు ప్రభుత్వాలను ప్రశ్నించిన వారే నిజమైన జర్నలిస్టులని ప్రభుత్వాలను విమర్శించే కథనాలు రాసే హక్కు జర్నలిజానికి జర్నలిస్టులకు ఉందని ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ విమర్శిస్తూ కథనాలు రాసే వారిపై కేసులు పెట్టడం గాని వారిని భయభ్రాంతులకు గురి చేయడం గాని వారిని తిట్టడం గాని చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని తీర్పునివ్వడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారే నిజమైన కలం కార్మికులని ప్రతి ఒక్కరూ షయం ఉల్లాఖాన్ ను ఆదర్శంగా తీసుకొని కథనాలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు చేను రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు సర్వి నాగరాజు, వేరుపుల మహేందర్, సభ్యులు చీకటి వీరన్న, మహంకాళి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 27న సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు పిలుపు**




తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 17: తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో సిపిఎం మండల మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఈ యొక్క సభలో జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ విస్తరణ కోసం ఈ మూడు సంవత్సర కాలంలో అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసిన పార్టీ సిపిఎం పార్టీని దేశం రాష్ట్రం జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి పార్టీ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు అమరవీరుల త్యాగాలతో ఏర్పడ్డ ఎర్రజెండా వారి వారసత్వం తీసుకొని ముందుకు పోవాలని పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పద్మనాభుల సుధాకర్ అంగిరేకుల నరసయ్య బింగి రమేష్ మిగినాటి వెంకట్రావు తుళ్లూరు నాగేశ్వరరావు కొలిచలం స్వామి దాసరి మహేందర్ దిండు మంగపతి ఇప్పుల పుష్పవతి బండారి సైదులు కోట ఉపేందర్ రెడ్డి పప్పుల ప్రసాద్ రేపాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వున్నం రామయ్యకు జల్లేపల్లి గ్రామ ప్రజల అంతిమ కన్నీటి వీడ్కోలు



తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 17: తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామం సిపిఎం సీనియర్ నాయకులు ఉన్నం రామయ్య వారం రోజులుగా అనారోగ్యంతో ఖమ్మం లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కొడుకులు వెంకటేశ్వరరావు, మోహన్ రావు, కోటేశ్వరరావు, ఇద్దరు బిడ్డలు కలరు. జల్లేపల్లి ఆయన నివాసంలో పార్థివదేహానికి పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పినారు. సిపిఎం మండల కమిటీ కార్యదర్శి కొమ్ము శ్రీను ఆయనకు లాల్ సలాం చెబుతూ ఆయన పార్దేవదేహంపై పార్టీ జెండాను కప్పి పార్టీ తరఫున ఆయనకు ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండలకార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఆయన సిపిఎం పార్టీ నిర్మాణం కొరకు గ్రామంలో ఆయన ఆయన చేసిన సేవలు పార్టీ ఎన్నటికీ మరువలేదని పార్టీకి చేసిన సేవలు, గ్రామానికి పలు శాశ్విత అభివృద్ధి కార్యక్రమాల గురించి శ్రీను వివరించాడు. ఈ మధ్యకాలంలోనే ఎనిమిది లక్షల వ్యయంతో గ్రామ ప్రజలకు, తదితర గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా జల్లేపల్లి గ్రామంలో శ్రీరామ కళ్యాణ మండపం ఆయన తల్లిదండ్రుల పేరున నిర్మించారని వెంకన్న చెప్పారు.ఉన్నం రామయ్య అంతిమయాత్రలో విషాద వదనముతో గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు అంతిమ కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ యొక్క కార్యక్రమాన్ని మొదటి నుండి చివరి వరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ దగ్గరుండి జరిపించారు గ్రామ పెద్దలు భాష బోయిన వీరన్న, పోట్ల జగదీష్, దీవెల శ్రీనివాస్, పొట్ల వాసుదేవరావు, నాగండ్ల రాము, గాదరి బాబు, కనమర్లపూడి శ్రీనివాస్, గడ్డం ఎంకన్న, మహేందర్, మట్టా సుధాకర్, వాసయ్య, సూర్యచంద్రం, జలంగి నగేష్, మేకల సైదులు,పొట్ల నాగేశ్వరరావు, మట్ట కృష్ణారావు, తమీర వెంకటరెడ్డి, కళామి, తదితరులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# తిరుమలాయపాలెంలో ఘనంగా వాల్మీకి జయంతి

## - చిత్రపటానికి పూలదండలు వేసి స్మరించుకున్న ఎంపీడీవో... షేక్. సిలార్ సాహెబ్




**తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, అక్టోబర్ 17:** తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా జరిగింది, మహర్షి వాల్మీకి చిత్రపటానికి తిరుమలాయపాలెం ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ పూలదండలు వేసి స్మరించుకున్నారు, అదేవిధంగా అన్ని శాఖల అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పుష్పగుచ్ఛాలు చిత్రపటంపై ఉంచి స్మరించుకున్నారు, ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మాట్లాడుతూ, సంస్కృత ఆదికవి, రామాయణ మహా కావ్య రచయిత, రామాయణాన్ని మహాకావ్యంగా మలిచి మానవ జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత మహర్షి వాల్మీకి అని అన్నారు, ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ . శారదా దేవి . సీనియర్ అసిస్టెంట్. షేక్ హుస్సేన్.జూనియర్ అసిస్టెంట్. తిగుళ్ల. శ్రీనివాస్. టైపిస్ట్ హుస్సేన్. అటెండర్లు మరియు కార్యాలయ సిబ్బంది టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాషబోయిన వీరన్న కాంగ్రెస్ మండల నాయకులు వార వెంకటేశ్వర్లు తవడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వ కట్టుబడి ఉంది: ఎమ్మెల్యేడాక్టర్ మురళి నాయక్..



**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 17:** ప్రజా సంక్షేమానికి ప్రభుత్వ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు.గురువారం నెల్లికుదురు మండలం ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్నటువంటి భవనం నందు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ మాట్లాడుతు.. ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షలరూపాయలను మంజూరు చేస్తున్నారు.ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారు.సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా డిసీ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్.నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, పట్నం శెట్టి నాగారాజు కొప్పు శ్రీను ,మాజీ ఎమ్ పీ పీ లు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,మండలం మహిళా నాయకులు, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు ధరలు అందుబాటులోకి తీసుకొని రావాలి: సిపిఎం

## - నిత్యం పెరుగుతున్న ధరలను నియంత్రించి సామాన్యులకు ధరలు అందుబాటులో తీసుకోనిరావాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్



**తొలి అక్షరం/మిర్యాలగూడ, అక్టోబర్ 17:** సిపిఎం కేంద్ర కమిటీ మేరకు మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామంలో కూరగాయల దండ తో పెరుగు తున్నటువంటి ధరలకు వ్యతిరేకంగా వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలు నియంత్రించడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారని దాని పర్యావసరమే ఈరోజు సామాన్య మానవులు జీవితాలు గుదిబండ లాగా మారి పెరుగుతున్న ధరలకు సతమతమవుతున్నారని వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ధరలను నియంత్రణకు పూనుకోవాలని ఈరోజు దినసరి కూలీ నుంచి మధ్యతరగతి కుటుంబాల వరకు ఈ పెరుగుతున్న ధరలకు జీవితాన్ని ఎదురిదలేక ఇబ్బందులు పడుతున్నారని ఆ విషయము ఈ గుడ్డి చెవిటి పాలకులకు అర్థం కావడం లేదని వారు తెలిపారు. సామాన్య మానవుడు పండుగల సమయంలో నిత్యవసర వస్తువుల కోసం కూరగాయల కోసం మార్కెట్లో వెళితే వారు అక్కడున్నటువంటి ధరలను చూసి బెంబలెత్తిపోతున్నారని అయినా సరే ఈ ప్రభుత్వాలు వాటిని నియంత్రణ చేయడం లో పూర్తిగా విఫలమవుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కనేకంటి రామకృష్ణ, సిపిఎం శాఖ కార్యదర్శి వస్కూల సూర్యం, కన్నెకంటి సీతారాములు, నీరజ, సైదులు, వెంకన్న, యశోద, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు చేపల పెంపకంతో ఆదాయం పెంచుకోండి

## - మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్

## - చేప పిల్లలు పంపిణీ చేసిన ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్





**తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, అక్టోబర్ 17:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో పలు గ్రామాలకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం పిండిప్రోలు వెదుళ్ళ చెరువు పాతర్లపాడు పైనంపల్లి బచ్చోడు తదితర గ్రామాల మత్స్యకారులు పాల్గొని ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయబడుతున్న చేప పిల్లలను వారి వారి చెరువులలో వదలటం కోసం తిరుమలాయపాలెం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం నుండి తీసుకువెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి శివప్రసాద్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మత్స్య శాఖ ఫీల్డ్ ఆఫీసర్ చాముండేశ్వరి భాను ప్రకాష్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు మత్స్యకారులు ఈ ఉచిత చేప పిల్లలను తమ తమ చెరువులలో పోసుకొని ప్రభుత్వం ద్వారా ఉపాధిని పొందుతారని మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రభుత్వ యొక్క సదుద్దేశమని మత్స్యకారులు ఈ పథకం ద్వారా వారి చెరువులలో చేప పిల్లలలో పెంచుకోవడం ద్వారా ఉపాధి పొందుతారని ప్రతి గ్రామంలోనూ మత్స్య సొసైటీలు కు ఈ చేప పిల్లలను పంపీయడం జరుగుతుందని విడతల వారీగా అన్ని చెరువులకు చేప పిల్లలను పంపిణీ జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వార వెంకటేశ్వర్లు రామనబోయిన వెంకటేశ్వర్లు తగడబోయిన కృష్ణ కీసర శ్రీను భాష బోయిన వీరన్న పులకాని వెంకటేశ్వర్లు కుంట వెంకటేశ్వర్లు చింతల యాదగిరి వివిధ గ్రామాల నుండి వచ్చిన మత్స్య సొసైటీ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పద్ధతి మార్చుకో..లేని యెడల మూల్యం చెల్లించక తప్పదు..

## - చూలకణగా చూస్తే ఊరుకోం.. - ఎమ్మెల్యే పనితీరుపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం.. మా శ్వాస ,మా రక్తం కాంగ్రెస్ మరణించే వరకు కాంగ్రెస్ లోనే... - బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, ఎదళ్ల యాదవరెడ్డి



**తొలి అక్షరం/నెల్లికుదురు, అక్టోబర్ 17:** ఎమ్మెల్యే పద్ధతి మార్చుకో లేదంటే మూల్యం చెల్లించక తప్పదు అని బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యాదవరెడ్డిహెచ్చరించారు.గురువారం స్థానిక విశ్రాంతి భవనంలో కార్యకర్తల తో మండల పార్టీ అధ్యక్షులు గొల్ల పల్లి ప్రభాకర్ గౌడ్ లు కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో యాదవ రెడ్డి మాట్లాడుతూ, పదవి ఉన్నా లేకపోయినా పార్టీ కోసం కష్టపడ్డ ,ప్రతి కార్యకర్తను కాపాడుకొంటాం చులకనగా చూస్తే ఊరుకోం మని ఎమ్మెల్యే పని తీరు పై ధ్వజమెత్తారు.గురువారం పార్టీ కోసం మా కుటుంబం త్యాగం చేసి చరిత్ర ఉందని మా శ్వాస మా రక్త కాంగ్రెస్ పార్టీ అని పదవులకోసం పని చేసిన వారం కాదని పార్టీ కోసం పని చేసిన వాళ్లమని అన్నారు. రెండు పడవల మీద ప్రయాణం చేయకూడదని, బలరాం నాయక్ మనుషులు నా దగ్గరికి వస్తే ఎలా పని చేయాలి అనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఎమ్మెల్యే పనితీరుపై పట్ల గ్రామాలలో కార్యకర్తలు అసహనానికి గురి అవుతున్నారని పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను ఎమ్మెల్యే గుర్తించకపోవడం చాలా దారుణం అన్నారు. మండలంలో ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలను మానుకోవాలని, ఎమ్మెల్యే గెలుపు కోసం ఎంత కష్టపడ్డామో ప్రతి కార్యకర్తకు గ్రామ గ్రామాన తెలుసూనని అలాంటప్పుడు కష్టపడ్డ కార్యకర్తలను విస్మరించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తాను ఒక పిసిసి నియమించినటు వంటి బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని అనే ప్రోటోకాల్ ను మర్చిపోయి, మండలంలో జరిగే అటువంటి సమావేశాలకుఆహ్వానించకపోవడం చాలా దారుణం అన్నారు. ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రతి గ్రామంలో కష్టపడ్డ కార్యకర్తలు ఉన్నారని గుర్తుంచుకోవాలన్నారు.అందరితో కలిసి పోతావా లేదంటే, ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. గ్రామాల్లో వేసినటువంటి ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మురళి నాయక్ పనితీరు పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి సలహాదారు నరేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేయడంజరుగుతుందన్నారు.**కష్టపడ్డ కార్యకర్తకు సముచిత స్థానం కల్పించాలి: మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు..**ఎమ్మెల్యే మురళి నాయక్ గెలిచినప్పటి నుండి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించకపోవడం చాలా దారుణం అని మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీకి నష్టం చేయాలని చూస్తే, ఊరి పొలిమేరను దాటనీయమని హెచ్చరించారు.పార్టీలో ఉండి అవమానాలను భరించలేమని దొంగ దందాలు ఇసుక మాఫియా బెల్లం తదితర దందాలు చేసే వారికి అండదండాలు ఉండడం నీకు తగునా? కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం కార్యకర్తలు అసహనానికి గురి కావద్దు అని పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షులు రత్నాపురం యాకయ్యవివిధ గ్రామాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు దండంపల్లి సైదులు వలభోజు వెంకటేశ్వర్లు, ఆకుల కొమురెల్లి ,చట్లయాకయ్య బండపల్లి కృష్ణ ,కిషన్ నాయక్ జగన్ నాయక్ ,మౌలానా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబాని పరామర్శించిన ఎమ్మెల్యే ..



**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 17:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల బిక్షం తండ్రి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మృతదేహాన్ని సందర్శించి ఘనంగా. నివాళులర్పించారు. గురువారం మండలంలోని మదనతుర్తి గ్రామానికి చెందిన మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పయ్యావుల బిక్షం తండ్రి మల్లయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మల్లయ్యమృత దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబాన్ని ఓదార్చిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు కోప్పు జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లబోజు వెంకటేశ్వర్లు, కొప్పు శ్రీను ఎండి మౌలానా సురేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్ట్ సక్రాంనాయక్‌కు కిసాన్ పరివార్ రూ.10వేల ఆర్థిక సహకారం..

## - వైద్యపరంగా సహకరిస్తామని హామీఇచ్చిన సిఈఓ డాక్టర్ వివేక్..





**తొలి అక్షరం/డోర్నకల్, అక్టోబర్ 17:** మంచానికే పరిమితమైన డోర్నకల్ మండల జర్నలిస్ట్ సక్రాంనాయక్ పరిస్థితి ని కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ దృష్టికి తీసుకవెళ్ళిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్..మానవత్వంతో స్పందించి బూర్గుపాడు శివారు దుబ్బతండా లోని సక్రాంనాయక్ ఇంటికి వచ్చిన సిఈఓ వివేక్..స్వతహాగా వైద్యుడు కావడంతో సక్రాంనాయక్ మెడికల్ రిపోర్ట్ లను పరిశీలించి హైదరాబాద్ లోని వైద్యులతో ఫోన్ లో మాట్లాడిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్..తక్షణ సహాయంగా రూ.10వేల చెక్కును అందజేసిన సిఈఓ వివేక్హైదరాబాద్ ఆసుపత్రికి వచ్చిన సందర్భంలో తనకు ఫోన్ చేస్తే కిసాన్ పరివార్ పక్షాన మెరుగైన వైద్యసహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చి, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దైర్యం చెప్పిన డాక్టర్ వివేక్..జర్నలిస్ట్ ల సహకారాన్ని తమ సంస్థ కోరుకుంటుందని, అదే సందర్భంలో వారికి ఏ..కష్టం వచ్చినా తమ పరివారం లోని సభ్యునిగా భావించి, బాధ్యతగా అండగా కిసాన్ పరివార్ నిలుస్తుందని ఈ.. సందర్భంగా సిఈఓ డాక్టర్ వివేక్ తెలిపారు.తమ వినతికి స్పందించి స్వయంగా వచ్చి ఆర్థిక సహకారాన్ని అందించడంతోపాటు, మానసికంగా ధైర్యాన్ని అందించిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ కు, కిసాన్ పరివార్ సంస్థ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ దన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, డోర్నకల్ మండల అధ్యక్షులు సరేష్, ప్రధానకార్యదర్శి ప్రకాష్, బాధ్యులు యాకేష్, యువరాజ్, కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, కిసాన్ పరివార్ బాద్యులు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావరాలపై పోలీస్ దాడులు: జిల్లా ఎస్పీ






**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 17:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని మండలంలో గ్రామాలలో మారుమూల ప్రాంతాలలో ఈరోజు తెల్లవారుజామున నుండి గుడుంబా తయారీ పై దాడులు నిర్వహించి గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల గురించి, వాటితో పాటు కొత్త చట్టాలు, సైబర్ నేరలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడులు మరియు కఠిన శిక్షల పైన అవగాహన కల్పిస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీసులు అధికారులు మరియు సిబ్బంది. ఈ దాడులలో జిల్లా పరిధిలో మొత్తం 338 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, నల్ల బెల్లం 610 కేజీలు, 5840 లీటర్ల బెల్లం, చెక్కర పానకాన్ని ధ్వంసం చేసి 33 కేసులు నమోదు చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో డిఎస్పీలు , సీఐలు , ఎస్.ఐలు మరియు సిబ్బంది కలిపి 155 మంది పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా లో గుడుంబా స్తావరాలపై అలుపెరగని యుద్ధం ప్రకటించామని,ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడులు నిర్వహించిన అనంతరం గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని వివరించి అవగాహన కల్పించారు. నూతన చట్టాలు గురించి, సైబర్ నేరాలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడుల గురించి, కొత్త చట్టాలు అమలు చేసే కఠినమైన శిక్షల గురించి అవగాహన కల్పించారు. అనంతరం నరసింహుల పేట మండల కేంద్రంలో గుడుంబా స్థావరాలపై పలు గ్రామాలలో స్థానిక ఎస్సై గురువారం దాడులు నిర్వహించారు సుమారు 20 లీటర్ల పానకం ధ్వంసం చేసినట్లు స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ తెలిపారు.

# కాంగ్రెస్ అధిష్టానం జిల్లా పార్టీ అధ్యక్షునిగా గంట సంజీవరెడ్డి పేరు పరిశీలన


- కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జిగా... - 10 సంవత్సరాలు మండల పార్టీ అధ్యక్షులుగా... - 20 సంవత్సరాలు కలవల గ్రామ సర్పంచిగా... - సింగిల్విండో చైర్మన్ - 40 సంవత్సరాల నుండి రాజకీయ లలో కొనసాగుతూ ప్రస్తుత కేసముద్రంమార్కెట్ చైర్మన్ - ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కూడా పేరు పెట్టి పిలిచే వ్యక్తులలో సంజీవరెడ్డి ఒకరు





**తొలి అక్షరం/ఇనుగుర్తి/కేసముద్రం, అక్టోబర్ 17:** మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన టో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘంట సంజీవరెడ్డి పేరు పరిశీలనలో ఉన్నదని విశ్వసనీయ సమాచారం 40 సంవత్సరాల నుండి రాజకీయ లలో కొనసాగుతూ ప్రస్తుత కేసముద్రంమార్కెట్ చైర్మన్గా ఉన్న సంజీవరెడ్డి పేరు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పరిశీలించారని సమాచారం ఎందుకంటే గత డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కి రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్సీ లేదా రాష్ట్రస్థాయి పదవి ఇచ్చే ఆలోచనలో ఉన్నందున జిల్లా పార్టీని నడిపే సత్తా ఉన్న నాయకుడిగా సంజీవరెడ్డి కి పేరు ఉంది డోర్నకల్ మహబూబాబాద్ ఇల్లందు నియోజకవర్గాలలో పట్టు కూడా ఉంది కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జిగా మరియు పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేయడం జరిగింది ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి అత్యంత సన్నిహితులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కూడా పేరు పెట్టి పిలిచే వ్యక్తులలో సంజీవరెడ్డి ఒకరు అంతేకాకుండా మంత్రివర్యులు సీతక్క ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మైబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ మరియు పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కి కూడా అత్యంత సన్నితంగా ఉంటూ జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు ముందుకెళ్లడం జరుగుతుంది గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో 10 సంవత్సరాలు మండల పార్టీ అధ్యక్షులుగా 20 సంవత్సరాలు కలవల గ్రామ సర్పంచిగా సింగిల్విండో చైర్మన్గా మార్కెట్ చైర్మన్ గా మరి ఇప్పుడు ప్రస్తుత మార్కెట్ చైర్మన్ గా ఉండడం జరిగింది ఇంతకంటే పెద్ద అనుభవాలు కూడా ఎవరికి లేవు మహబూబాబాద్ జిల్లా రాజకీయాలలో అజాతశత్రువుగా అందరి నోట్లో నాలుకగా ఉంటూ కష్టం వచ్చిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటూ అందర్నీ సమన్వయ చేసే వ్యక్తిగా పేరున్న వారు సంజీవరెడ్డి జిల్లా రాజకీయాలలో వర్గాలకు తావు లేకుండా పార్టీని ఏకతాటిపై నడిపించే వ్యక్తిగా సంజీవరెడ్డి ఉండడం చేత జిల్లా అధ్యక్ష పదవి అతనిని వరించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు




**తొలి అక్షరం/ఆళ్లగడ్డ,అక్టోబర్ 17:** పట్టణంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం జరిగాయి. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని వాల్మీకి సోదరులు వాల్మీకి గ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వాల్మీకి జీవితంలోని ముఖ్య ఘట్టాలను వివరించారు. వాల్మీకి మహర్షిగా మారి రామాయణం గ్రంధాన్ని రచించాడన్నారు. వారి జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకొని ఉన్నతస్థితికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రంగనాయకులు, ఓబులేసు, రామకృష్ణ, శ్రీధర్ పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుతోనే ఎస్సారెస్పీ జలాల రాక

- బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్



**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 17:** నర్సింహులపేట,కేసీఆర్ సంకల్పంతోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఎస్సారెస్పీ కాలువల ద్వారా డోర్నకల్ నియోజకవర్గం చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందుతుందని బిఆర్ ఎస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షుడు జిల్లా నాయకులు బండి రమేష్ అన్నారు. గురువారం మండలంలోని పెదనాగారం స్టేజీ వద్ద ఎస్సారెస్పీ జలాలను పరిశీలించారు అనంతరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.కెసిఆర్ సాగునీరుకు ఇబ్బందులు లేకుండా చూశారని,24 గంటల ఉచిత కరెంటు అందించారని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇంకా ప్రారంభించలేదని రైతులకు ఇస్తామన్నరూ.500 బోనస్ ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు.ఇందిరమ్మ కమిటీలలో ప్రతి రాజకీయ పార్టీల సభ్యులను చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.డోర్నకల్ నియోజకవర్గంలో కొన్ని వేల కోట్ల అభివృద్ధి పనులు చేసిన ఘనత ఒక మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అభివృద్ధి చేశారని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో సర్పంచ్ జెడ్పిటిసి. ఎంపీటీసీలుఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవబోతున్నామని ఆయన దిమావ్యక్తం చేశారు.

# జర దేకో ఎమ్మెల్యే సార్

- ప్రమాదకరంగా మారిన - కొమ్ములవంచతో పాటు వివిధ గ్రామాలు - వరద కోతకు గురైన రోడ్డు... ప్రమాదకరంగా మారిన వైనం - అధికారులు వెంటనే స్పందించి మరమత్తులు చేయాలని కోరుతున్న ప్రజలు







**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 17:** గత నెల రోజుల క్రితం భారీగా వర్షపాతం నమోదైన నరసింహుల పేట మండల కేంద్రంలో ఉధృతంగా వరద నీరు ప్రవహించడంతో మండలంలోని. కొమ్ములవంచ. తో పాటు కొన్నిగ్రామాలలో రోడ్డుకు అటు ఇటు మట్టి కొట్టుకపోవడంతో మరియు రోడ్డు పై అత్యధిక వేగం తో నీరు ప్రవహించటంతో రోడ్డు కూడా బొందలు బొందలుగా మారి రోడ్డు ప్రమాదకరంగా మారింది.ఈ రోడ్డు నుండి రైతులు, వాహనదారులు తండా గ్రామ ప్రజలు వారి గ్రామాల నుండి మండల కేంద్రానికి చేరడం,ఇక్కడి నుండి ఖమ్మం టూ వరంగల్. మహబూబాబాద్. నెల్లికుదురు వెళ్లే దారి నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి నిత్యం ప్రజలు ప్రయాణం చేసే రోడ్డు కావున అధికారులు వెంటనే స్పందించి,రోడ్డుకు ఇరు వైపులా మట్టి పోయించి,రోడ్డు పై బొందలు బొందలు లేకుండా మరమ్మత్తు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు..ఒక వేళ అధికారులు స్పందించని యెడల రెండు వాహనాలు ఒకేసారి వస్తే రోడ్డు ప్రక్కన వరదతో ఏర్పడిన గుంతలలో పడే అవకాశం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఇరువైపులా రోడ్లకు మరమ్మతులు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో వేగం పెంచాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**తొలి అక్షరం/హనుమకొండ, అక్టోబర్ 17:** హనుమకొండ జిల్లా పరిధిలో చేపట్టిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, కుడా పరిధిలోని వివిధ అభివృద్ధి పనులపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, కుడా, టౌన్ ప్లానింగ్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియ, కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎక్కడైతే చెరువులు, కుంటలు ఉన్నచోట్లా రెవెన్యూ, సాగునీటి పారుదల శాఖల అధికారులు కూడా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియలో పాల్గొ నాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలలో డీపీవో చర్యలు చేపట్టాలన్నారు. విస్తీర్ణం ప్రకారం చెరువులు, కుంటలకు సంబంధించిన భూములకు హద్దులను ఏర్పాటు చేయాలని సాగునీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలో చేపట్టనున్న జంక్షన్, సుందరీకరణ పనులకు సంబంధించిన వివిధ అంశాలను కుడా, ఆర్టీసీ అధికారులతో చర్చిం చారు. హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, డీపీవో లక్ష్మీ రమాకాంత్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ నోడల్ అధికారి శంకర్ కుమార్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఇంచార్జి సీపీవో రవీందర్ రాడెకర్, ఈఈ రాజయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఐదుగురికి పోయిన ఫోన్లను అప్పగించిన ఎస్సై సురేష్

- మండల ప్రజలు హర్ష వ్యక్తం



**తొలి అక్షరం/నర్సింహులపేట అక్టోబర్ 17:** నరసింహులు పేట పోలీసు ఆధ్వర్యంలో ఐదుగురికి పోయిన ఫోన్లను అప్పగించిన స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ గురువారం మండలంలోని కొంతమంది తమ ఫోన్ లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా పోలీసు వారు CEIR అనే వెబ్సైట్ ద్వారా ఫోన్లను వెతిక 5 ఫోన్ లను బాధిత 5 గురు వ్యక్తులకు అప్పగించారు. కాన్స్టేబుల్ విజయ్ అందించడం జరిగింది.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

- టీకాలు వేస్తున్న పశు వైద్య అధికారి సౌమ్య



**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబరు17:** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి సట్ల సౌమ్య అన్నారు. మండలంలోని కౌసల్య దేవి పల్లి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వేశారు వచ్చే నెల 14వ తేదీవరకు రెండవ విడత గాలికుంటు వ్యాధినివారణ టీకాలు వేస్తున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతులు





**తొలి అక్షరం/హనుమకొండ, అక్టోబర్ 17 :** తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ అండ్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతులు గురువారం శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. బుధవారం చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతుల కూతురు నిశ్చితార్థ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహా మండపంలో అర్చకులు, వేదపండితులు చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతులకు మహదాశీర్వచనం నిర్వహించి, శేష వస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సాగంటి మంజుల నియామకం

**తొలి అక్షరం/హనుమకొండ: అక్టోబర్ 17 :** బిసి రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మహిళా విభాగం) గా హనుమకొండ గోపాలపురానికి చెందిన సాగంటి మంజుల ను నియమించినట్లు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ అభ్యున్నతి కోసం బీసీ బిడ్డగా మంజుల చేస్తున్న చైతన్యవంతమైన కార్యక్రమాలు తెలుసుకుని తనకి సముచిత స్థానం కలిపించి నట్టు తెలిపారు. గురువారం ఎరగట్టు గుట్ట వద్ద తమ కార్యాల యంలో నియామక పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. బీసీల సాధికారత కోసం బీసీ బిడ్డ గా తన వంతు కృషి చేస్తానని మంజుల అన్నారు. ఈ కార్యక్రమం లో సురేష్ తో పాటు ముంజాల రాజేందర్ గౌడ్, బుసాని రమేష్ ముదిరాజ్, పలు జిల్లాల అద్యక్షులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# చిత్రసీమ అండతోనే ధైర్యంగా నిలబడ్డా

## - కొండా సురేఖ వ్యాఖ్యలపై మరోమారు స్పందించిన సమంత

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సమంత మరోసారి స్పందించారు. తన వెబ్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి మాట్లాడారు. ఇటీవల చర్చనీయాంశమైన కొండా సురేఖ వ్యాఖ్యల గురించి ప్రస్తావించగా.... సమంత ఈవిధంగా స్పందించారు. 'ఈరోజు ఇక్కడ కూర్చోవడానికి ఎంతోమంది మద్దతు కారణం. చిత్రసీమకు చెందిన ప్రముఖుల ప్రేమ, నాపై వారికి ఉన్న నమ్మకమే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. వారు నాలో ధైర్యం నింపారు. కష్టాలను ఎదుర్కోవడంలో వారి మద్దతు నాకెంతో సాయపడింది. వారు నా పక్షాన నిలవకపోతే కొన్ని పరిస్థితులను అధిగమించేందుకు చాలా సమయం పట్టేది. నా చుట్టూ ఉన్నవారి నమ్మకం వల్లే సమస్యలను ఎదుర్కోగలిగాను' అని అన్నారు. ఆన్‌లైన్ ట్రోలింగ్‌లపై సమంత స్పందిస్తూ.. అలాంటి వాటి గురించి ఎక్కువ ఆలోచించను అని అన్నారు. 'ద్వేషపూరిత సందేశాలను స్వీకరించినప్పుడు వాటి ప్రభావం నాపై పడకుండా చూసుకుంటాను. దాన్ని పంపిన వారు కూడా అలాంటి బాధనే అనుభవించారేమో అని ఆలోచిస్తాను' అని తెలిపారు. ఇక తన అనారోగ్య కారణం వల్ల 'సిటాడెల్: హనీ బన్నీ'ను తిరస్కరించాలని భావించినట్లు సమంత చెప్పారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్‌లో ఆమె స్పై ఏజెంట్‌గా నటించారు. దీని గురించి మాట్లాడుతూ.. దర్శకులు నన్ను ఈ సిరీస్ కోసం సంప్రదించగానే నేను చేయలేనని చెప్పాను. ఈ పాత్రను చేయగలనని నిజంగా అనుకోలేదు. దానికి సరిపోయే నలుగురు హీరోయిన్ల పేర్లను కూడా రాజ్ అండ్ డీకే కు సిఫార్సు చేశాను. వాళ్లు అయితే ఈ పాత్రకు కచ్చితంగా న్యాయం చేయగలరని చెప్పాను. నేను చేయలేనని వేడుకున్నా. అయినా వాళ్లు పట్టుబట్టి నాకోసం వేచిచూశారు. ఇప్పుడు సిరీస్ పూర్తయ్యాక ఇంత గొప్ప పాత్ర ఇచ్చిన దర్శకులకు థ్యాంక్స్ చెప్పాను. మరొకరిని తీసుకోకుండా నాతో చేయడం నా అదృష్టంగా భావించానని చెప్పారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన 'సిటాడెల్: హనీ బన్నీ'లో సమంత, వరుణ్ ధావన్‌లు ప్రధానపాత్రల్లో నటించారు. నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ సిరీస్ అందుబాటులో ఉండనుంది.






# త్వరలోనే పట్టాలకెక్కనున్న ఓజి

అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ సినిమాలు ఒకదానివెంట మరొకటి వరుసగా పునః ప్రారంభం అవుతున్నాయి. 'హరి హర వీరమల్లు' చిత్రీకరణ ఇప్పటికే ఊపందుకుంది. విజయవాడలో కీలక సన్నివేశాల్ని చిత్రీకరిస్తున్నారు. త్వరలోనే 'ఓజీ' సెట్‌లోకీ అడుగు పెట్టనున్నారు పవన్‌కల్యాణ్. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న 'ఓజీ' చిత్రీకరణని పునః ప్రారంభించినట్టు నిర్మాణ సంస్థ ప్రకటించింది. రామోజీ ఫిల్మ్‌సిటీలో కథానాయకుడు లేని కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. 'హరిహర వీర మల్లు' పూర్తయిన తర్వాత, పవన్‌కల్యాణ్ 'ఓజీ' సెట్లోకి అడుగు పెట్టనున్నారు. ఈ రెండు సినిమాలు వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఎన్నికల కారణంగా గతేడాది వీటి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. వీటితోపాటు 'ఉస్తాద్ భగత్‌సింగ్' కూడా పూర్తి చేయాల్సి ఉంది పవన్. ఆయన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, మధ్యలో సినిమాలకి సమయం కేటాయిస్తున్నారు.



## డియర్ స్టూడెంట్స్'తో వస్తున్న

# నయనతార

లేడీ సూపర్‌స్టార్ నయనతార వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'టెస్ట్ , 'మన్నాన్‌గట్టి 1960' చిత్రాలు పూర్తి చేసిన ఆమె ప్రస్తుతం 'డియర్ స్టూడెంట్స్'తో సినిమాతో బిజీ కానుంది. ఇటీవల చిత్ర బృందం ఆమెను సెట్‌లోకి ఆహ్వానించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నయన్ ఓ ఫొటో షేర్ చేశారు. కాలేజీ స్టూడెంట్స్ చుట్టూ తిరిగే ఈ వినోదాత్మక చిత్రాన్ని సందీప్ కుమార్, జార్జ్ ఫిలిప్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. నివిన్ పౌలీ కీలక పాత్ర పోషిస్తున్నారు. 'లవ్ యాక్షన్ డ్రామా' చిత్రం తర్వాత నివిన్, నయన జంటగా నటిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో నయన విద్యా రుద్రన్ అనే టీచర్‌గా కనిపించనున్నటు సమాచారం. ప్రస్తుతం నయన జాబితాలో 'అమ్మోరు 2', 'తని ఒరువన్ 2' చిత్రాలున్నాయి.గతేడాది జవాన్, ఇరైవన్, అన్నపూర్ణ చిత్రాలతో అలరించారు నయన్.

# బాహుబలి -3 ఉంటుంది



## - తమిళనిర్మాత కె.ఈ జ్ఞానవేల్ ఆసక్తికర వ్యాఖ్యలు

బాహుబలి -3' గురించి తమిళనిర్మాత కె.ఈ జ్ఞానవేల్ రాజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమా సత్తాచాటిన ఈ చిత్రం తమిళ వెర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా రెండు భాగాలు సక్సెస్ సాధించి భారీ వసూళ్లు రాబట్టడంతో అభిమానులు పార్ట్ 3 కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా కేఈ జ్ఞానవేల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దీనిపై ఆసక్తికర కామెంట్ చేశారు. 'కంగువా' సీక్వెన్స్‌ల మధ్య గ్యాప్‌ను సమర్థిస్తూ 'బాహుబలి 3' ప్రస్తావనను తీసుకొచ్చారు. 'కంగువా' ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. 'గత వారం బాహుబలి మేకర్స్‌తో చర్చించాను. పార్ట్ 3 ప్లాన్ చేసే పనిలో ఉన్నారు. దానికంటే ముందు రెండు సినిమాలు ఉన్నాయి. వాటి తర్వాతే 'కల్కి 2', 'సలార్ 2' రిలీజ్ అవుతాయి' అని అన్నారు. దీంతో ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. 'బాహుబలి-3' కోసం వెయిటింగ్ అంటూ ప్రభాస్ ఫ్యాన్ సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేస్తున్నారు. గతంలో కూడా రాజమౌళి ఒక సందర్భం లో బాహుబలి-3' గురించి మాట్లాడారు. దీని మూడో భాగం ఉంటుంది. 'బాహుబలి' చుట్టూ జరిగే ఎన్నో సంఘటనలు ఈసారి మీకు చూపించనున్నాం. దీనికి సంబంధించిన వర్క్ చేస్తున్నాం. మా నిర్మాత శోభు యార్లగడ్డ కూడా ఆసక్తిగా ఉన్నారు. అయితే ఈ సినిమా రావడానికి కాస్త సమయం పట్టొచ్చు. కానీ 'బాహుబలి' రాజ్యం నుంచి ఆసక్తికర వార్త అయితే కచ్చితంగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం రాజమౌళి..మహేశ్ సినిమాతో 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం చేయబోతున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు, ఫొటో షూట్‌లు జరుగుతున్నాయి. అమెజాన్ అడవుల నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ చిత్రంలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు విదేశీ భాషల్లోనూ ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

# సంక్రాంతికి మారిన గేమ్‌ఛేంజర్

## - డిసెంబర్‌పై కన్నేసిన పలు సినిమాలు

సినిమాల విడుదలకు పండుగలే మెయిన్ టా÷-గ్గ÷ట్. సంవత్సరం సెకెండాఫ్‌లో దసరా, దీపావళి ముఖ్య పండుగలు. వాటిని టార్గెట్ చేసుకుని మేకర్స్ సినిమాల విడుదల ప్లాన్ చేసుకుంటారు. ఈ రెండు పండుగల తర్వాత ఓ మాదిరి చిత్రాలు విడుదలవుతాయి కానీ పెద్ద చిత్రాలను విడుదల చేయడానికి అంతగా ఆసక్తి చూపించరు. ఇకపోతే జనవరి ప్రారంభం, సంక్రాంతికి సినిమాలను భారీగా ప్లాన్ చేస్తారు. అందుకు భిన్నంగా ఇప్పుడు పరిస్థితి ఉంది. డిసెంబరులోనూ పెద్ద సినిమాలు క్యూ కడుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో క్రేజీ సినిమాలు రాబోతున్నాయి. ముఖ్యంగా డిసెంబరుపై చాలా సినిమాల గురి ఉంది. డిసెంబరు 6న 'పుష్ప 2' విడుదలకు సిద్ధమైంది. 20న 'గేమ్ ఛేంజర్' విడుదల అనుకున్నారు. కానీ వాయిదా పడింది. ఆ చిత్రం సంక్రాంతి బరిలో ఉంది. అలా గేమ్ ఛేంజర్ వాయిదా పడిందో, ఆ డేట్ పై మిగిలిన నిర్మాతలు కన్నేశారు. నాగచైతన్య 'తండేల్'ని డిసెంబరు 20న విడుదల చేయాలన్నది ఓ ప్లాన్. అయితే దీనిపై అల్లు అరవింద్ ఇంకా సరైన నిర్ణయం తీసుకోలేదు. డిసెంబరు 20న నితిన్ 'రాబిన్ హుడ్' విడుదల చేసే ఆలోచనలో ఉంది చిత్రబృందం. ఇంద్రగంటి మోహనకృష్ణ, పియదర్శి కాంబినేషన్‌లో 'సారంగపాణి' అనే ఓ సినిమా రెడీ అవుతోంది. ఈ సినిమాను డిసెంబరు 20న విడుదల చేయాలని చూస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా ఇదే డేట్‌ని ఫిక్స్ చేసింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమా రూపుదిద్దుకొంది. డిసెంబరు 21న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని చిత్రబృందం ప్రకటించేసింది. అంతే కాదు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'ను డిసెంబరు 20 లేదా 21న విడుదల చేసే సన్నాహాల్లో ఉన్నారు. ఆగస్టు 15, వినాయక చవితి, దసరాకి చాల సినిమాలే విడుదలయ్యాయి. అయితే ఏదీ ఆశించిన రీతిలో వసూళ్లు తీసుకురాలేకపోయాయి. మళ్లీ దీపావళికి సినిమాలు వరుస కట్టాయి. డిసెంబర్‌లో క్రిస్మస్‌కు ముందు కూడా వాతావరణమే కనిపించబోతోంది. సోలోగా రావడం కంటే ఇలా పోటీ మధ్యలో వస్తేనే కిక్ ఉంటుందని నిర్మాతలు భావిస్తున్నట్లు పరిస్థితి కనిపిస్తోంది.



# ప్రదీప్ తాజా చిత్రం

## - అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి

యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టి.. క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించి.. హీరోగా మారిన వారి జాబితాలో ముందు వరుసలో ఉంటాడు ప్రదీప్ మాచిరాజు. 30 రోజుల్లో ప్రేమించటం ఎలా? సినిమాతో హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు ప్రదీప్. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రదీప్‌కు హీరోగా మంచి మార్కులే పడ్డాయి. చాలా రోజుల తర్వాత రెండో సినిమాను ప్రకటించేశాడు ఈ స్టార్ యాంకర్. ప్రదీప్ ఈ సారి పవన్ కల్యాణ్ సినిమా టైటిల్‌పైనే కన్నేశాడు. ప్రదీప్ నటిస్తోన్న తాజా చిత్రం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. హీరోయిన్లు ఒకరినొకరు చూసుకుంటూ చిరునవ్వులు చిందిస్తున్న స్టిల్ నెట్టింటిని షేక్ చేస్తోంది. ఓ వైపు అందమైన ఊరు, మరోవైపు ఆయుధాలు చేత బట్టిన గ్రామస్థులు, క్లాస్ రూంలో ప్రదీప్, ఇంట్లో హీరోయిన్ కనిపిస్తున్న విజువల్స్‌తో



కట్ చేసిన మోషన్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ప్రేమ కథ నేపథ్యంలో ఉండబోతుందని హింట్ ఇచ్చేసినట్టు మోషన్ పోస్టర్ చెబుతుండగా.. మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. మోంక్స్ అండ్ మంకీస్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానిక ఇఏ రాధన్ సంగీతం అందిస్తున్నాడు. నితిన్ భరత్ స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహిస్తున్నారు.